సాక్షి

03-04-2021

# రసవత్తరంగా ఎస్‌పీఎల్ టోర్నీ

## సెమీ ఫైనల్‌కు చేరిన ఎస్ఆర్‌కే, పొట్టి శ్రీరాములు ఇంజనీరింగ్ కళాశాలల జట్లు

విజయవాడస్పోర్ట్స్: సాక్షి మీడియా గ్రూప్, కేఎల్ యూనివర్సిటీ సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న సాక్షి ప్రీమియర్ లీగ్(ఎస్‌పీఎల్) క్రికెట్ టోర్నీ జిల్లాస్థాయి మ్యాచ్‌లు రసవత్తరంగా సాగుతున్నాయి. కానూరు వీఆర్ సిద్ధార్థ ఇంజినీరింగ్ కళాశాలలో ఎనిమిది సీనియర్ జట్లు, నాలుగు మ్యాచ్‌లలో శుక్రవారం తలపడ్డాయి. వీటిల్లో విజయం సాధించిన పొట్టి శ్రీరాములు ఇంజనీరింగ్ కళాశాల, ఎస్ఆర్‌కె ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ జట్లు సెమీ ఫైనల్‌కు చేరాయి. ఏపీఎండీసీ, ఏపీ స్కిల్ డవలప్‌మెంట్ కార్పొరేషన్ సౌజన్యంతో నిర్వహిస్తున్న ఈ మ్యాచ్‌లను సాక్షి బీఎం కె.అప్పన్న, ఈవెంట్ ఆర్గనైజర్ ఇ.శ్రీహరి పర్యవేక్షించారు.

### నేటి మ్యాచ్‌లు

1.ఎస్ఆర్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ, పొట్టి శ్రీరాములు ఇంజినీరింగ్ కాలేజీ(సెమీఫైనల్)
2. ఆంధ్రా లయోల డిగ్రీ కాలేజీ, వీఆర్ సిద్దార్థ ఇంజనీరింగ్ కాలేజీ (క్వార్టర్ ఫైనల్)
3. కేబీఎన్ డిగ్రీ కాలేజీ, నోబుల్ డిగ్రీ కాలేజీ(క్వార్టర్ ఫైనల్)



లింగయ్య ఇంజినీరింగ్ కాలేజ్ వర్సెస్ పొట్టి శ్రీరాములు ఇంజినీరింగ్ కాలేజీ జట్ల మధ్య పోటీ దృశ్యం

### దుమ్మురేపిన లయోల

క్వార్టర్ రౌండ్‌లో ఆంధ్రా లయోల డిగ్రీ కాలేజీ జట్టు ఆల్‌రౌండ్ ప్రతిభను కనబర్చింది. ప్రత్యర్థి శ్రీవాణి గ్రూప్ ఆఫ్ ఇనిస్టిట్యూషన్స్‌పై 46 పరుగుల తేడాతో ఘన విజయం సాధించింది. టాస్ గెలిచిన లయోల బ్యాటింగ్ ఎంచుకుని నిర్ణీత 10 ఓవర్లకు నాలుగు వికెట్లు నష్టపోయి 91 పరుగులు చేసింది. ఓపెనర్లతోపాటు వన్‌డౌన్ బ్యాట్స్‌మెన్ సైతం తడబడి మూడు, నాల్గో ఓవర్‌లో పెవిలియన్ బాట పట్టారు. మిడిలార్డర్ శ్యాంబాబు(21 బాల్స్, 28 పరుగులు), ప్రణీత్(10బాల్స్, 13పరుగులు) జట్టును ఆదుకున్నారు. శ్రీవాణి గ్రూప్ జట్టు ఇచ్చిన 17 ఎక్స్‌ట్రా పరుగులతో లయోల జట్టు అత్యధిక స్కోర్ సాధించింది. 92 పరుగుల విజయ లక్ష్యంతో బరిలో దిగిన శ్రీవాణి జట్టు 45 పరుగులకే 9.5వ ఓవర్ వద్ద కుప్పకూలింది. మిడిలార్డర్ నాగబాబు(13బాల్స్, 19పరుగులు) మినహా ఏ ఒక్కరూ రాణించలేదు. లయోల బౌలర్లు విసిరిన బంతులకు బెంబేలెత్తిన శ్రీవాణి బ్యాట్స్‌మెన్‌లు నలుగురు డకౌట్ అయ్యారు. 28 పరుగులు చేసి ఒక వికెట్ తీసి ఆల్ రౌండ్ ప్రతిభ కనబర్చిన శ్యాంబాబు మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్‌గా నిలిచాడు.



విజేత : ఆంధ్ర లయోల డిగ్రీ కాలేజీ జట్టు



మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ శ్యామ్ బాబు

* 04-10-2020 ఈనాడు *

## ఎన్‌సీసీ 'సి' గ్రేడు ప్రయోగ పరీక్షలు

**కరెన్సీనగర్, న్యూస్‌టుడే:** జిల్లాలోని పలు డిగ్రీ కళాశాలల్లో ఎన్‌సీసీలోని ఆర్మీ, నేవీ, వాయు విభాగాల్లో శిక్షణ పూర్తి చేసుకున్న కేడెట్లకు గురువారం 'సి' కేటగిరీ ప్రయోగ పరీక్షలు నిర్వహించారు. కాకినాడ గ్రూపు కమాండర్ కల్నల్ రిషి కుమార్ ఆదేశాల మేరకు 17(ఎ) బెటాలియన్ లెఫ్టినెంట్ కల్నల్ పి. మధుసూదనరావు పర్యవేక్షణలో 400 మంది కేడెట్లకు స్థానిక ఆంధ్రా లయోల కళాశాలలో ప్రయోగ పరీక్షలు చేపట్టారు. మార్క్‌పోస్ట్, మ్యాప్ రీడింగ్, ఫీల్డ్ క్రాఫ్, యుద్ధ విన్యాసాలు తదితర అంశాల్లో వ్యక్తిగత పరీక్షలు నిర్వహిస్తున్నామని, వచ్చే ఆదివారం వివిధ కళాశాలల్లో రాత పరీక్షలు చేపడతామని అధికారులు పేర్కొన్నారు.



కేడెట్లకు వ్యక్తిగత పరీక్షలు చేస్తున్న ఎన్‌సీసీ అధికారులు

# NCC ACTIVIES DURING 2019-2020

Felicitating IGC RDC Cadet:

JUNIOR UNDER OFFICER Anil kumar got selected in IGC Republic camp secunderabad and was congratulated by 17(A) Bn. Army staff and concerned Camp officers on **4th October,2020.**

Junior Under Officer Anil Kumar is from Andhra Loyola College,Vijayawada.

* 04-10-2020 ఈనాడు *

## ఎన్‌సీసీ 'సి' గ్రేడు ప్రయోగ పరీక్షలు

**కరీంనగర్, న్యూస్‌టుడే:** జిల్లాలోని పలు డిగ్రీ కళాశాలల్లో ఎన్‌సీసీలోని ఆర్మీ, నేవీ, వాయు విభాగాల్లో శిక్షణ పూర్తి చేసుకున్న కేడెట్లకు గురువారం 'సి' కేటగిరీ ప్రయోగ పరీక్షలు నిర్వహించారు. కాకినాడ గ్రూపు కమాండర్ కల్నల్ రిషి కుమార్ ఆదేశాల మేరకు 17(ఎ) బెటాలియన్ లెఫ్టినెంట్ కల్నల్ పి.మధుసూదనరావు పర్యవేక్షణలో 400 మంది కేడెట్లకు స్థానిక ఆంధ్రా లయోల కళాశాలలో ప్రయోగ పరీక్షలు చేపట్టారు. మార్చ్‌పాస్ట్, మ్యాప్ రీడింగ్, ఫీల్డ్ క్రాఫ్, యుద్ధ విన్యాసాలు తదితర అంశాల్లో వ్యక్తిగత పరీక్షలు నిర్వహిస్తున్నామని, వచ్చే ఆదివారం వివిధ కళాశాలల్లో రాత పరీక్షలు చేపడతామని అధికారులు పేర్కొన్నారు.



కేడెట్లకు వ్యక్తిగత పరీక్షలు చేస్తున్న ఎన్‌సీసీ అధికారులు

# NCC ACTIVIES DURING 2019-2020

Felicitating IGC RDC Cadet:

JUNIOR UNDER OFFICER Anil kumar got selected in IGC Republic camp secunderabad and was congratulated by 17(A) Bn. Army staff and concerned Camp officers on **4th October,2020.**

Junior Under Officer Anil Kumar is from Andhra Loyola College,Vijayawada.



4

ఈనాడు 5.2.2021



## లయోల కళాశాల అధ్యాపక సంఘం నూతన కార్యవర్గం

**కరెన్సీనగర్, న్యూస్‌టుడే:** ఆంధ్ర లయోల కళాశాల అధ్యాపకుల సంఘం నూతన కార్యవర్గం ఏకగ్రీవ ఎన్నిక, బాధ్యతల స్వీకరణ కార్యక్రమం గురువారం కళాశాల సెమినార్ హాలులో జరిగింది. నూతన అధ్యక్షులుగా డాక్టర్ తుమ్మల శ్రీకుమార్, ప్రధాన కార్యదర్శిగా మొవ్వా శ్రీనివాస రెడ్డి, ఉపాధ్యక్షులుగా శామ్యూల్ దయాకర్, సంయుక్త కార్యదర్శిగా ఆర్.పి.ఎల్.దుర్గాబాయ్, కోశాధికారిగా దాసరి ప్రవీణ్‌లు బాధ్యతలు స్వీకరించారు. వీరు రెండేళ్ల పాటు పదవిలో కొనసాగుతారు. గత రెండేళ్లపాటు సంఘం నిర్వహించిన పలు కార్యక్రమాలను వీరయ్య చౌదరి, అన్నే రవికుమార్, నెహ్రూ, రవీంద్ర రాజులు వివరించారు. ఈ సందర్భంగా ఆక్టా కార్యదర్శి ఎ.వి.రవి కుమార్‌ను నూతన సంఘం సన్మానించింది. కార్యక్రమంలో ప్రిన్సిపల్ కిశోర్, కరస్పాండెంట్ ఫాదర్ సగాయరాజ్‌లు ప్రత్యేక అతిథులుగా పాల్గొన్నారు.

ALC Staff Association 2021-2023

on 5-2-2021

ఆంధ్రప్రభ - 5.2.2021

## లయోల కళాశాలలో నూతన కార్యవర్గ ఏకగ్రీవ ఎన్నిక



గుణదల , ఫిబ్రవరి 4(ప్రభ న్యూస్) : 2021-2023 సంవత్సరాల కాలానికి గాను ఆంధ్ర లయోల కళాశాల అధ్యాపకుల సంఘం తమ నూతన కార్యవర్గాన్ని ఏర్పర్చుకుని గురువారం బాధ్యతల స్వీకరణ కార్యక్రమం నిర్వహించారు. తొలుత 2019-21 సంవత్సర కాలంలో చేపట్టిన కార్యక్రమాలను అందించిన సేవలను అప్పటి కార్యవర్గ చాగంటి వీరయ్య చౌదరి ఆచార్య అన్నె రవికుమార్, యస్ ఏపి నెహ్రూ చిత్రాజు రవీంద్రాజు, డాక్టర్ శామ్యూల్ దయాకర్ వివరించారు. నూతన కార్యవర్గం అధ్యక్షులుగా ఆచార్య తుమ్మల కుమార్, ప్రధాన కార్యదర్శిగా ఆచార్య మొవ్వా శ్రీనివాసరెడ్డి ఉపాధ్యక్షులుగా డాక్టర్ ఎ. శామ్యూల్ దయాకర్ సంయుక్త కార్యదర్శిగా డాక్టర్ ఆర్ పి యల్ దుర్గబాయ్, కోశాధికారిగా దాసరి ప్రవీన్ , అనుబంధ సంయుక్త కార్యదర్శిగా సి. హెచ్ శ్రీనివాస్ పదవీ బాధ్యతలు చేపట్టారు. వారు రెండు సంవత్సరాల పాటు బాధ్యతలు నిర్వహిస్తారు. ఈ కార్యక్రమానికి కళాశాల యాజమాన్యం కార్యదర్శి కరస్పాండెంట్ ఫాదర్ డాక్టర్ యం. సగయరాజు, కళాశాల ప్రిన్సిపాల్ రెవ. ఫాదర్ డాక్టర్ జి. ఏ. కిషోర్ ముఖ్య అతిథులుగా పాల్గొని అధ్యాపక నాయకులను అభినందించారు.

* 08.01.2021. ఈనాడు *

# ఆక్వాకల్చర్ ఆధారిత రంగాల్లో మెరుగైన అవకాశాలు



కార్యక్రమానికి హాజరైన శంకర్‌రావు తదితరులు

**కరెన్సీనగర్, న్యూస్‌టుడే:** భవిష్యత్తులో ఆక్వాకల్చర్ ఆధారిత రంగాల్లో మెరుగైన అవకాశాలు రానున్నాయని ఫిషరీస్ జాయింట్ డైరెక్టర్ డాక్టర్ పి.శంకర్ రావు చెప్పారు. కేంద్ర మినిస్ట్రీ ఆఫ్ కామర్స్, ఇండస్ట్రీ ఆధ్వర్యంలో ఆంధ్రా లయోల కళాశాల బీఎస్సీ లైఫ్ సైన్సెస్ చదువుతున్న ఎస్సీ, ఎస్టీ విద్యార్థులకు మూడు రోజుల ఉచిత శిక్షణ తరగతులు గురువారం ప్రారంభించారు. దీనికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఆక్వా కల్చర్ ఆధారిత కార్యక్రమాలకు సాంకేతిక మద్దతు అందిస్తున్నట్లు తెలిపారు. నాబార్డు, ఎన్ఎఫ్‌డిబిల ద్వారా సాంకేతిక శిక్షణ కార్యక్రమాలు జరుగుతున్నాయని, విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. రాష్ట్ర ఉన్నత విద్యా మండలి అకడమిక్ అధికారి జి.మాథ్యూ శ్రీరంగం మాట్లాడుతూ ఔత్సాహిక పారిశ్రామిక వేత్తలను తయారు చేసేలా విశ్వవిద్యాలయాలు, డిగ్రీ, ఇంజినీరింగ్ కళాశాలల్లో 'ఎంట్రపెన్యూర్ స్టార్ట్‌అప్ ఇంక్యుబేషన్' కేంద్రాలను ఉన్నత విద్యా మండలి ఈ విద్యా సంవత్సరం నుంచి ప్రారంభిస్తున్నట్లు వెల్లడించారు. విద్యార్థులను జాబ్‌సీకర్స్‌గా కాకుండా ఎంప్లాయిమెంట్ జనరేటర్స్‌గా తీర్చిదిద్దడానికి ఉన్నత విద్యా మండలి తగు చర్యలు తీసుకుంటుందన్నారు. మొదటి రోజున విద్యార్థులకు 'తలాపియా' చేపపై శిక్షణ అందించారు. కార్యక్రమంలో తలాపియా ప్రాజెక్టు ఇన్‌చార్జి అధికారి అప్పలనాయుడు, కళాశాల కరస్పాండెంట్ ఫాదర్ సగాయ రాజ్, ప్రిన్సిపల్ విక్టర్ ఇమ్మాన్యుయేల్, వైస్ ప్రిన్సిపల్ లూర్దు రాజు, జంతుశాస్త్ర విభాగ అధ్యాపకులు కె.రవిశంకర్, సంధ్యారాణి, గీతా మాధుర్య, హెప్సిబా పాల్గొన్నారు.

* ఈనాడు : 08.01.2021 *

ఈనాడు: 09.03.2021

# లయోలా కళాశాలలో కేడర్ క్యాంప్

పటమట, మార్చి 8(ప్రభన్యూస్): ఆంధ్రా నావెల్ యూనిట్ స్థానిక లయోలా కళాశాలలో ఈ నెల 4వ తేదీ నుంచి 8వ తేదీ వరకు ఎన్ సీసీ నేవి వింగ్, 8 కేడర్ క్యాంప్ నిర్వహించారు. ఎన్‌సీసీ నేవల్ సింగ్ కమాండింగ్ ఆఫీసర్ కెప్టెన్ ఆర్ శ్రీనివాసరావు మాట్లాడుతూ ఎన్ సీసీ కేడెట్లు క్రమశిక్షణతో నడుచుకోవాలని, సమాజ అవసరాలలో సేవలందించేందుకు ముందుండాలని తెలిపారు. 5 రోజుల కేడర్ క్యాంప్ కేడెట్స్, పెరేడ్ లో పాటు పర్సనాలిటీ డెవలప్‌మెంట్, కమ్యూనిటీ డెవలప్ మెంట్, వెపన్ ట్రైనింగ్ వంటి తదితర అంశాలలో తర్ఫీదునిచ్చారు. ఈ కార్యక్రమంలో కెప్టెన్ ఆర్ శ్రీనివాసరావు ప్రతిభ కనపర్చిన కేడెట్స్ కు మెడల్స్, సర్టిఫికెట్లు ప్రదానం చేశారు. కార్యక్రమంలో ఎం. కొండయ్య (సూపరింటెండ్స్ రామ లింగేశ్వరరావు ఎస్ ఎం ఐ, నాగేంద్రదేవి సీనియర్ అసిస్టెంట్ డాక్టర్ పరమేశ్వరరావు, వెంకటేష్ చీఫ్ ఇన్స్ట్రక్టర్ విజయ్, స్వప్న కేర్‌టేకర్, జాన్ మేరిస్ స్టెల్లా సిద్ధార్థ ఆంధ్రలయోలా ఎన్ సీసీ నేవీ కేడెట్లు పాల్గొన్నారు.









## స్త్రీలే సమాజానికి స్ఫూర్తి ప్రదాతలు

కరెన్సీనగర్, న్యూస్‌టుడే: మన దేశ సంస్కృతిలో శక్తి స్వరూపిణిగా మహిళను కొలుస్తారని, ఒకప్పుడు పితృస్వామ్య ప్రాధాన్యత కలిగిన కుటుంబ వ్యవస్థల నుంచి మహిళ శక్తిగా మారుతోందని ఏపీ సైన్స్ అండ్ టెక్నాలజీ సమాఖ్య (అప్‌కాస్ట్) కార్యదర్శి సభ్యురాలు టి. అపర్ణ అన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని ఆంధ్రా లయోల కళాశాల ఉమెన్ సెల్ ఆధ్వర్యంలో జిల్లాలోని వివి[illegible] పాఠశా[illegible] [illegible] సబర్చిన 67 మంది ఉపాధ్యాయినులను సోమవారం ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మహిళల్లోని ప్రజ్ఞాపాటవాలకు పట్టం కట్టే రోజును అందరూ ఆశిస్తున్నారని, స్త్రీ హక్కుల పరిరక్షణ కోసం ప్రతి ఒక్కరూ నడుంబిగించాలన్నారు. తొలుత కళాశాల ప్రిన్సిపల్ ఫాదర్ జి.ఎ.పి. కిశోర్ మాట్లాడుతూ మత ప్రాధాన్యత కలిగిన దేశాల్లో పురుషాధిక్యత ఎక్కువగా కనిపిస్తోందన్నారు. తల్లే సృష్టికి మూలమని, అలాంటి స్త్రీలు సమాజానికి స్ఫూర్తిప్రదాతలని కరస్పాండెంట్ ఫాదర్ సగాయ రాజ్ అన్నారు. విజయవాడ ఉప విద్యాశాఖాధికారి ఎల్. చంద్రకళ, కరస్పాండెంట్ ఫాదర్ బాలశౌరి, ఉమెన్ సెల్ నిర్వాహకులు బి. శివకుమారి, తదితరులు పాల్గొన్నారు.



అపర్ణను సత్కరిస్తున్న లయోల యాజమాన్యం

ఈనాడు: 09-03-2021

# మహిళా హక్కులపై అవగాహన సదస్సు



లీలాకుమారిని సత్కరిస్తున్న సిబ్బంది

గుణదల (విజయవాడ తూర్పు): మహిళలు తమ హక్కులపై అవగాహన పెంపొందించుకుని ఆత్మ స్థైర్యంతో ముందుకు సాగాలని ఆంధ్రప్రదేశ్ హైకోర్టు సీనియర్ న్యాయవాది బీఎం లీలా కుమారి అన్నారు. ఆంధ్ర లయోలా కళాశాల సెమినార్ హాల్‌లో మహిళా హక్కులపై అవగాహన సదస్సు గురువారం జరిగింది. ఈ కార్యక్రమానికి అతిథిగా హాజరైన లీలాకుమారి మాట్లాడుతూ స్వాతంత్ర్య కాలంలో సమాజంలో మహిళపై చిన్నచూపు ఉండేదన్నారు. ఆ కాలంలో స్త్రీలు కేవలం ఇంటికే పరిమితమై ఉండేవారని తెలిపారు. కానీ ఆధునిక ప్రపంచంలో మహిళలు అన్ని రంగాల్లో దూసుకుపోతున్నారని పేర్కొన్నారు. ముఖ్యంగా విద్యార్థి దశ నుంచే మహిళలు తమ హక్కులపై అవగాహన కలిగి ఉండాలని సూచించారు. ఆర్థిక పరిస్థితులు ఎలా ఉన్నా వాటిని అధిగమించి ప్రతి ఒక్కరూ విద్యాధికులు కావాలని తెలిపారు. విద్యార్థులు కేవలం పాఠ్యాంశాలకే పరిమితం కాకుండా ప్రస్తుత సమాజ పరిస్థితులను ఆకళింపు చేసుకోవాలని చెప్పారు. అనంతరం విద్యార్థులకు చట్టాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో భాగంగా కళాశాల సిబ్బంది లీలాకుమారిని శాలువాతో సత్కరించారు. కళాశాల ప్రిన్సిపాల్ ఫాదర్ విక్టర్ ఇమ్మానియేలు, కరెస్పాండెంట్ ఫాదర్ సహాయరాజు, ఫాదర్ లూర్థురాజు, అధ్యాపకులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

* సాక్షి : 11-12.2020 *

* సాక్షి : 11-12-2020 *

EENADU 11-12-202

# నూతన ఆవిష్కరణలతో సమాజ ప్రగ

**కరెన్సీనగర్, న్యూస్‌టుడే:** చిన్నతనం నుంచే విద్యార్థులు శాస్త్ర పరిజ్ఞానంపై మక్కువ పెంచు కొని భావి శాస్త్రవేత్తలుగా ఎదగాలని కృష్ణా, గుంటూరు జిల్లాల ఉపాధ్యాయ ఎమ్మెల్సీ టి.కల్ప లత అన్నారు. జాతీయ బాలల సైన్స్ కాంగ్రెస్. జిల్లా స్థాయి పోటీలు శుక్రవారం స్థానిక ఆంధ్ర లయోల కళాశాలలో నిర్వహించారు. ముఖ్యఅతి థిగా హాజరైన కల్పలత మాట్లాడుతూ వ్యవ సాయ, వైద్య రంగంలో నూతన ఆవిష్కర ణలు చేసి, సమాజ ప్రగతికి తోడ్పడాలని సూచించారు. జిల్లా విద్యాశాఖాధికారిణి తాహెరాసుల్తానా మాట్లాడుతూ ఉపాధ్యా యులు విద్యార్థులకు నిత్య జీవిత సంఘటన లతో సమన్వయం చేస్తూ సైన్సు సబ్జెక్టులను బోధించాలని ఉపాధ్యాయులకు చెప్పారు. అప్ కాస్ట్ సమన్వయకర్త మైనం హుస్సేన్ మాట్లా డుతూ వివిధ డివిజన్ల స్థాయి విజేతలుగా నిలిచిన 43 మంది బాల శాస్త్రవేత్తలు, టీచర్లు పోటీలకు హాజరయ్యారని, ఇం ప్రాజెక్టులను రాష్ట్రస్థాయి పోటీలకు ఎం మన్నారు. కళాశాల ప్రిన్సిపల్ పాద రెక్టార్ బాలశౌరి, విజయవాడ డివిజన్ శాఖాధికారి కె.రవికుమార్, డీసీఈబీ పి.లలితమోహన్, అప్‌కాస్ట్ డి.ఎ.సి. నెహ్రూ, రిసోర్సు పర్సన్లు పాల్గొన్నారు



విద్యార్థుల ప్రాజెక్టులను తిలకిస్తున్న

ఈ: 13.06.2020 *

# విద్యాసంస్థలకు 30 ర్యాంకులు

## ఐఆర్‌ఎఫ్ ర్యాంకులు
## టించిన కేంద్రం

ు, దిల్లీ: నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్
ఫ్రేమ్ వర్క్ (ఎన్ఐఆర్ఎఫ్) కింద
నవ వనరుల అభివృద్ధి శాఖ ప్రకటించిన
ద్యాసంస్థల ర్యాంకుల్లో తెలుగు రాష్ట్రా
్యాసంస్థలు పెద్దగా సత్తా చాటలేకపో
మొత్తం పది విభాగాల్లో 760 ర్యాంకులు
ా, అందులో రెండు రాష్ట్రాల్లోని విద్యా
58 ర్యాంకులు దక్కాయి. తెలంగాణ
్యసంస్థలకు 28, ఏపీలోని విద్యాసంస్థలకు
ులు వచ్చాయి. ఇంజినీరింగ్ విభాగంలో
ాద్ ఐఐటీ, ఓవరాల్, యూనివర్సిటీల
హైదరాబాద్ కేంద్రీయ విశ్వవిద్యా
ెలుగురాష్ట్రాల్లో అగ్రగామిగా నిలిచాయి.

### ాటిన ఐఐటీలు

ల్ విభాగంలో మద్రాస్ ఐఐటీ, విశ్వవి
ాల విభాగంలో బెంగళూరు ఇన్‌స్టిట్యూట్
్ తొలి స్థానాల్లో నిలిచాయి. బెంగళూరు
, జేఎన్‌యూ, బెనారస్ హిందూ వర్సిటీ
మొదటి మూడు విశ్వవిద్యాలయాలుగా
. మొదటి మూడు ఇంజినీరింగ్ కళాశా
లల్లో ఐఐటీ మద్రాస్, ఐఐటీ దిల్లీ, ఐఐటీ బాంబే నిలిచాయి.

### స్కూల్ ఆఫ్ ప్లానింగ్ అండ్ ఆర్కిటెక్ట్‌కు 9వ స్థానం

విజయవాడ, న్యూస్‌టుడే: స్కూల్ ఆఫ్ ప్లానింగ్ అండ్ ఆర్కిటెక్ట్ (విజయవాడ)కు 9వ ర్యాంకు, ఆంధ్రా లయోలా డిగ్రీ కళాశాలకు 36వ ర్యాంకు, సెయింట్ ఫ్రాన్సిస్ కాలేజ్ ఫర్ ఉమెన్ (హైదరాబాద్)కు 76వ ర్యాంకు, ప్రభుత్వ కళాశాల (రాజమహేంద్రవరం)కు 116వ ర్యాంకు లభించాయి.

### కేఎల్ డీమ్డ్ వర్సిటీకి 41వ ర్యాంకు

విశ్వవిద్యాలయాల విభాగంలో కేఎల్ డీమ్డ్ విశ్వవిద్యాలయం జాతీయ స్థాయిలో 41వ ర్యాంకు సాధించిందని ఉపకులపతి డాక్టర్ ఎల్.ఎస్.ఎస్.రెడ్డి తెలిపారు. ఇంజనీరింగ్ విభాగంలో జాతీయ స్థాయిలో 58వ ర్యాంకు, మేనేజ్‌మెంట్ విభాగంలో 70వ ర్యాంకు సాధించామని అన్నారు.

తెలుగు రాష్ట్రాల నుంచి వివిధ విభాగాల్లో ర్యాంకులు పొందిన సంస్థల వివరాలు ఈనాడు.నెట్‌లో

# మొదటి ర్యాంకులో ఐఐటి మద్రాస్

- 8వ స్థానంలో జెఎన్‌యు
- జాతీయ స్థాయి ర్యాంకులు ప్రకటించిన ఎంహెచ్‌ఆర్‌డి




ప్రజాశక్తి-న్యూఢిల్లీ బ్యూరో

దేశంలోనే అత్యుత్తమ విద్యా సంస్థగా ఐఐటి మద్రాస్ నిలిచింది. దేశంలోని విద్యా సంస్థలకు నేషనల్ ఇన్స్టిట్యూషనల్ ర్యాంకింగ్ ఫ్రేమ్‌వర్క్ (ఎన్ఐఆర్ఎఫ్)-2020 ర్యాంకులను కేంద్ర మానవ వనరుల అభివృద్ధి మంత్రిత్వ శాఖ (ఎంహెచ్ఆర్‌డి) విడుదల చేసింది. గురువారం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఎంహెచ్ఆర్డీ మంత్రి రమేష్ పోఖ్రియాల్ నిశాంక్, సహాయ మంత్రి సంజయ్ ధోత్రే పది విభాగాలకు ర్యాంకులు విడుదల చేశారు. దేశంలో మొత్తం విద్యా సంస్థల్లో ఐఐటి మద్రాస్ అగ్రభాగాన నిలిచింది. రెండో ర్యాంకును ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ సైన్స్, బెంగళూర్, మూడో ర్యాంకును ఐఐటి ఢిల్లీ, నాల్గో ర్యాంకును ఐఐటి ముంబాయి, ఐదో ర్యాంకును ఐఐటి ఖరగ్‌పూర్, ఆరో ర్యాంకును కాన్పూర్, ఏడు ర్యాంకును ఐఐటి గౌహతి, ఎనిమిదో ర్యాంకును జవహర్ లాల్ నెహ్రూ యూనివర్శిటీ (జెఎన్‌యు) న్యూఢిల్లీ, తొమ్మిదో ర్యాంకును ఐఐటి రూర్కీ, పదో ర్యాంకును బెనారస్ హిందూ యూనివర్శిటీ (బిహెచ్‌యు), వారణాసి నిలిచాయి. ఓవర్‌లాల్ విభాగంలో ఆంధ్రా యూనివర్సిటీకి 36వ ర్యాంకు లభించింది. యూనివర్శిటీ విభాగంలో యూనివర్శిటీ ఆఫ్ హైదరాబాద్ ఆరో స్థానంలో నిలిచింది. ఐఐటిల్లో హైదరాబాద్ ఐఐటి 8వ స్థానంలో నిలిచింది.

**ఆంధ్రా యూనివర్శిటీకి 36వ ర్యాంకు**

ఓవరాల్ విభాగంలో టాప్ వందలో ఏపి నుంచి మూడు, తెలంగాణ నుంచి నాలుగు విద్యా సంస్థలు ఉన్నాయి. ఆంధ్రప్రదేశ్ నుంచి ఆంధ్రా యూనివర్శిటీ(ఎయు)కి 36వ ర్యాంక్ దక్కింది. అలాగే శ్రీ వెంకటేశ్వర యూనివర్శిటీ (ఎస్‌వియు)కి 68వ ర్యాంక్‌లో నిలిచింది. కోనేరు లక్ష్మయ్య ఎడ్యుకేషన్ ఫౌండేషన్ యూనివర్శిటీ 70వ ర్యాంక్‌లో నిలిచింది. యూనివర్శిటీల విభాగంలో ఏపి నుంచి ఆంధ్రా యూనివర్శిటీ 19 ర్యాంకు, శ్రీ వెంకటేశ్వర యూనివర్శిటీ 38 ర్యాంకు, కెఎల్ యూనివర్శిటీ 41 ర్యాంకు, గాంధీ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ మేనేజ్‌మెంట్ 71 ర్యాంకు, శ్రీసత్య సాయి ఇన్స్టిట్యూట్ ఆఫ్ అయ్యర్ లెర్నింగ్ 75 ర్యాంకు, విజ్ఞాన్ యూనివర్శిటీ 100 ర్యాంకులో నిలిచాయి.

ఇంజినీరింగ్ విభాగంలో కెఎల్ యూనివర్శిటీ, వడ్డేశ్వరంకి 58, కాలేజీ ఆఫ్ ఇంజినీరింగ్, విశాఖపట్నంకి 69, యూనివర్శిటీ కాలేజీ ఆఫ్ ఇంజినీరింగ్, కాకినాడకి 97, విజ్ఞాన్ యూనివర్శిటీ, గుంటూర్‌కి 118, శ్రీ వెంకటేశ్వర యూనివర్శిటీ, తిరుపతికి 153, వెలగపూడి రామకృష్ణ సిద్ధార్థ ఇంజినీరింగ్ కాలేజీ, విజయవాడకి 156, శ్రీ విద్యానికేతన్ ఇంజినీరింగ్ కాలేజీ, ఎ.రంగంపేటకి 184, జెఎన్‌టియుఎ కాలేజీ ఆఫ్ ఇంజినీరింగ్, అనంతపురంకి 185. గాయత్రి విద్యా పరిషత్ కాలేజీ ఆఫ్ ఇంజినీరింగ్, విశాఖపట్నంకి 188, పి.పుల్లారెడ్డి ఇంజినీరింగ్ కాలేజీ, కర్నూల్‌కి 190 ర్యాంక్‌లు దక్కాయి. మేనేజ్‌మెంట్ విభాగంలో ఇన్స్టిట్యూట్ ఫర్ ఫైనాన్సియల్ మేనేజ్‌మెంట్ అండ్ రీసెర్చ్, చిత్తూరు 53వ ర్యాంక్, కెఎల్ యూనివర్శిటీ 70 ర్యాంక్ దక్కాయి. ఫార్మసీ విభాగంలో ఎయు కాలేజీ ఆఫ్ ఫార్మసిటికల్ సైన్సెస్, విశాఖపట్నంకి 34 ర్యాంక్, శ్రీ పద్మావతి మహిళ విశ్వ విద్యాలయం, తిరుపతికి 42 ర్యాంక్, చలపతి ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఫార్మసిటికల్ సైన్సెస్, గుంటూరుకి 54 ర్యాంక్, రాఘవేంద్ర ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఫార్మసిటికల్ ఎడ్యుకేషన్ అండ్ రీసెర్చ్, అనంతపురంకి 54 ర్యాంక్, ఆచార్య నాగార్జున యూనివర్శిటీ, గుంటూరుకి 64 ర్యాంక్, శ్రీ వెంకటేశ్వర కాలేజీ ఆఫ్ ఫార్మసీ, చిత్తూరుకి 69 ర్యాంక్ దక్కింది.

కాలేజీల విభాగంలో ఆంధ్రప్రదేశ్‌లో లయోలా కాలేజీ, విజయవాడకి 36 ర్యాంక్ దక్కింది. మెడికల్ విభాగంలో శ్రీ వెంకటేశ్వర ఇన్స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ 38 ర్యాంక్‌లో నిలిచింది. ఆర్కిటెక్చర్ విభాగంలో ఏపి నుంచి స్కూల్ ఆఫ్ ప్లానింగ్ అండ్ ఆర్కిటెక్చర్, విజయవాడకు 9 ర్యాంకు దక్కింది.

* ప్రజాశక్తి : 13-06-2020 *

4

* ఈనాడు: 13.06.2020 *

# ఏపీ విద్యాసంస్థలకు 30 ర్యాంకులు

- ఎన్ఐఆర్ఎఫ్ ర్యాంకులు ప్రకటించిన కేంద్రం

**ఈనాడు, దిల్లీ:** నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ర్యాంకింగ్ ఫ్రేమ్ వర్క్ (ఎన్ఐఆర్ఎఫ్) కింద కేంద్ర మానవ వనరుల అభివృద్ధి శాఖ ప్రకటించిన ఉన్నత విద్యాసంస్థల ర్యాంకుల్లో తెలుగు రాష్ట్రాల్లోని విద్యాసంస్థలు పెద్దగా సత్తా చాటలేకపోయాయి. మొత్తం పది విభాగాల్లో 760 ర్యాంకులు ప్రకటించగా, అందులో రెండు రాష్ట్రాల్లోని విద్యాసంస్థలకు 58 ర్యాంకులు దక్కాయి. తెలంగాణలోని విద్యాసంస్థలకు 28, ఏపీలోని విద్యాసంస్థలకు 30 ర్యాంకులు వచ్చాయి. ఇంజినీరింగ్ విభాగంలో హైదరాబాద్ ఐఐటీ, ఓవరాల్, యూనివర్సిటీల విభాగంలో హైదరాబాద్ కేంద్రీయ విశ్వవిద్యాలయం తెలుగురాష్ట్రాల్లో అగ్రగామిగా నిలిచాయి.

### సత్తా చాటిన ఐఐటీలు

ఓవరాల్ విభాగంలో మద్రాస్ ఐఐటీ, విశ్వవిద్యాలయాల విభాగంలో బెంగళూరు ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ సైన్స్ తొలి స్థానాల్లో నిలిచాయి. బెంగళూరు ఐఐఎస్‌సీ, జేఎన్‌యూ, బెనారస్ హిందూ వర్సిటీ దేశంలో మొదటి మూడు విశ్వవిద్యాలయాలుగా నిలిచాయి. మొదటి మూడు ఇంజినీరింగ్ కళాశాలల్లో ఐఐటీ మద్రాస్, ఐఐటీ దిల్లీ, ఐఐటీ బాంబే నిలిచాయి.

### స్కూల్ ఆఫ్ ప్లానింగ్ అండ్ ఆర్కిటెక్ట్‌కు 9వ స్థానం

**విజయవాడ, న్యూస్‌టుడే:** స్కూల్ ఆఫ్ ప్లానింగ్ అండ్ ఆర్కిటెక్ట్ (విజయవాడ)కు 9వ ర్యాంకు, ఆంధ్రా లయోలా డిగ్రీ కళాశాలకు 36వ ర్యాంకు, సెయింట్ ఫ్రాన్సిస్ కాలేజ్ ఫర్ ఉమెన్ (హైదరాబాద్)కు 76వ ర్యాంకు, ప్రభుత్వ కళాశాల (రాజమహేంద్రవరం)కు 116వ ర్యాంకు లభించాయి.

### కేఎల్ డీమ్డ్ వర్సిటీకి 41వ ర్యాంకు

విశ్వవిద్యాలయాల విభాగంలో కేఎల్ డీమ్డ్ విశ్వవిద్యాలయం జాతీయ స్థాయిలో 41వ ర్యాంకు సాధించిందని ఉపకులపతి డాక్టర్ ఎల్.ఎస్.ఎస్. రెడ్డి తెలిపారు. ఇంజనీరింగ్ విభాగంలో జాతీయ స్థాయిలో 58వ ర్యాంకు, మేనేజ్‌మెంట్ విభాగంలో 70వ ర్యాంకు సాధించామని అన్నారు.

**తెలుగు రాష్ట్రాల నుంచి వివిధ విభాగాల్లో ర్యాంకులు పొందిన సంస్థల వివరాలు ఈనాడు.నెట్‌లో**

-x విశాలాంధ్ర : 13-06-2020 x-

## రంగాల వారీగా ఏపీకి వచ్చిన ర్యాంకుల వివరాలు..

| విద్యాసంస్థ ఓవరాల్ ర్యాంకింగ్ | ర్యాంకు |
|---|---|
| ఆంధ్రా యూనివర్సిటీ (విశాఖ) | 36 |
| శ్రీవేంకటేశ్వర యూనివర్సిటీ (తిరుపతి) | 68 |
| కోనేరు లక్ష్మయ్య ఎడ్యుకేషనల్ ఫౌండేషన్ యూనివర్సిటీ (వడ్డేశ్వరం, గుంటూరుజిల్లా) | 70 |

**మేనేజ్‌మెంటు విభాగంలో..**

| | |
|---|---|
| ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఫైనాన్షియల్ మేనేజ్‌మెంటు అండ్ రీసెర్చ్(శ్రీసిటీ, చిత్తూరు) | 53 |
| కోనేరు లక్ష్మయ్య ఎడ్యుకేషనల్ ఫౌండేషన్ యూనివర్సిటీ | 70 |

**యూనివర్సిటీ స్థాయిలో..**

| | |
|---|---|
| ఆంధ్రా యూనివర్సిటీ | 19 |
| శ్రీవేంకటేశ్వర యూనివర్సిటీ | 38 |
| కేఎల్.యూనివర్సిటీ | 41 |
| గాంధీ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ మేనేజ్‌మెంటు, విశాఖ | 71 |
| శ్రీసత్యసాయి ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ హయ్యర్ లెర్నింగ్ అనంతపురం | 75 |
| విజ్ఞాన్ ఫౌండేషన్ ఫర్ సైన్స్, టెక్నాలజీ అండ్ రీసెర్చ్ (గుంటూరు) | 100 |

**ఫార్మసీ రంగంలో..**

| | |
|---|---|
| ఏయూ కాలేజ్ ఆఫ్ ఫార్మాస్యూటికల్ సైన్సు | 34 |
| శ్రీ పద్మావతి మహిళా విశ్వవిద్యాలయం | 42 |
| చలపతి ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఫార్మాస్యుటికల్ సైన్సెస్, గుంటూరు | 54 |
| రాఘవేంద్ర ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఫార్మాస్యూటికల్ ఎడ్యుకేషన్, రీసెర్చ్ అనంతపురం | 55 |
| ఆచార్య నాగార్జున వర్సిటీ కాలేజ్ ఆఫ్ ఫార్మాస్యూటికల్ సైన్సెస్ గుంటూరు | 64 |
| శ్రీవేంకటేశ్వర కాలేజ్ ఆఫ్ ఫార్మసీ, చిత్తూరు | 69 |

**ఇంజనీరింగ్ విభాగంలో..**

| | |
|---|---|
| కేఎల్ యూనివర్సిటీ ఇంజనీరింగ్ కాలేజీ | 58 |
| ఏయూ ఇంజనీరింగ్ కాలేజీ | 69 |
| కాకినాడ జేఎన్‌టీయూ | 97 |
| విజ్ఞాన్స్ ఫౌండేషన్ ఫర్ సైన్స్, టెక్నాలజీ, రీసెర్చ్ (గుంటూరు) | 118 |
| శ్రీవేంకటేశ్వర యూనివర్సిటీ ఇంజనీరింగ్ కాలేజీ, తిరుపతి | 153 |
| వెలగపూడి రామకృష్ణ సిద్దార్థ ఇంజనీరింగ్ కాలేజీ విజయవాడ | 156 |
| శ్రీవిద్యానికేతన్ ఇంజనీరింగ్ కాలేజీ (రంగంపేట, చిత్తూరు జిల్లా) | 184 |
| జేఎన్‌టీయూ అనంతపురం ఇంజనీరింగ్ కాలేజీ | 185 |
| గాయత్రీ విద్యాపరిషత్ కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ (విశాఖపట్నం) | 188 |
| జి.పుల్లారెడ్డి ఇంజనీరింగ్ కాలేజ్ (కర్నూలు) | 190 |

**కాలేజీల స్థాయిలో..**

| | |
|---|---|
| ఆంధ్రా లయోలా కాలేజీ,విజయవాడ | 36 |

**మెడికల్ విభాగంలో..**

| | |
|---|---|
| శ్రీ వేంకటేశ్వర మెడికల్ సైన్సెస్, తిరుపతి | 38 |

**ఆర్కిటెక్చర్ విభాగంలో..**

| | |
|---|---|
| స్కూల్ ఆఫ్ ప్లానింగ్ అండ్ ఆర్కిటెక్చర్, విజయవాడ | 9 |

## తెలంగాణ విద్యా సంస్థలకు ర్యాంకులు ఇలా..

| విద్యా సంస్థ ఓవరాల్ కేటగిరీ | ర్యాంకు |
|---|---|
| హెచ్‌సీయు | 15 |
| ఐఐటి, హైదరాబాద్ | 17 |
| ఎన్ఐటి, వరంగల్ | 46 |
| ఉస్మానియా వర్సిటీ హైదరాబాద్ | 53 |

**ఇంజినీరింగ్ కేటగిరీలో..**

| | |
|---|---|
| ఐఐటీ హైదరాబాద్ ఐఐటీ | 8 |
| వరంగల్ ఎన్ఐటీ | 19 |
| ట్రిపుల్ ఐటీ, హైదరాబాద్ | 43 |
| జేఎన్‌టీయు | 57 |
| యూనివర్సిటీ కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్ | 88 |

**యూనివర్సిటీ కేటగిరీ**

| | |
|---|---|
| హెచ్‌సీయు | 6 |
| ఉస్మానియా వర్సిటీ | 29 |
| ట్రిపుల్ ఐటీ, హైదరాబాద్ | 78 |

**మేనేజ్‌మెంట్ విభాగం**

| | |
|---|---|
| ఇక్ఫాయ్ | 25 |
| ఇన్‌స్టిట్యూట్ మేనేజ్‌మెంట్ టెక్నాలజీ | 61 |

**ఫార్మసీ కేటగిరీ**

| | |
|---|---|
| ఎన్ఐపీఈఆర్ | 5 |

**కాలేజీ విభాగం**

| | |
|---|---|
| సెయింట్ ఫ్రాన్సిస్ కాలేజ్ ఫర్ ఉమెన్ | 73 |

## ఓవరాల్ కేటగిరీలో ర్యాంకులు ఇలా...

| ర్యాంకు | విద్యా సంస్థ |
|---|---|
| 1 | ఐఐటీ మద్రాస్ |
| 2 | బెంగళూరు ఐఐఎస్సీ |
| 3 | ఢిల్లీ ఐఐటీ |
| 4 | బాంబే ఐఐటీ |
| 5 | ఖరగ్‌పూర్ ఐఐటీ |
| 6 | కాన్పూర్ ఐఐటీ |
| 7 | గుహవటి ఐఐటీ |
| 8 | జేఎన్‌యూ ఢిల్లీ |
| 9 | రూర్కీ ఐఐటీ |
| 10 | బెనారస్ హిందూ యూనివర్సిటీ |

* THE HINDU: 13-06-2020 *

# IIT-Madras top institution in govt. ranking

## IISc, Bengaluru is second and IIT-Delhi third in NIRF released by HRD Ministry

SPECIAL CORRESPONDENT
NEW DELHI

The Indian Institute of Technology (IIT), Madras, is the country's best in the field of higher education, according to the National Institutional Ranking Framework (NIRF) released on Thursday. The Indian Institute of Science (IISc), Bengaluru, stands at the second place, followed by IIT-Delhi.

Under the universities category, the IISc topped the list, followed by Jawaharlal Nehru University and Banaras Hindu University. While Delhi University has dropped out of the top 10, all the best colleges are affiliated to it: Miranda House got the first rank in the colleges category, followed by Lady Shri Ram College for Women and Hindu College.

These rankings come a day after the QS World University Rankings showed that India's best – including the IISc and most IITs – have slipped in the global lists. This is due to the high weightage given to the perception parameter in most international rankings, Human Resource Development Minister Ramesh Pokhriyal Nishank said at the NIRF release. "The global agencies give us a lower ranking due to 'perception', which is a subjective parameter, and I do not agree with it," he said.

The NIRF, which was launched by the HRD Ministry in 2016, gives higher weight to parameters such as teaching and learning, student and faculty strength, use of financial resources, research papers and patents and graduation outcomes. Keeping in mind the social responsibility aspect of education in a developing country, there is a unique provision to judge institutions on inclusivity and outreach measures, including gender, geographical and socioeconomic diversity and the welcoming of differently abled students.

"90% of the parameters in NIRF are completely objective and fact-based, while only 10% is based on the subjective parameter of perception by academic peer," Mr. Nishank said.

Acknowledging that Indian institutions struggle on the "internationalisation" parameter in global rankings, he expressed confidence that the NIRF ranking will reach a point where international institutions will want to be included in the Indian ranking system rather than vice versa. The three best engineering institutions are all IITs, with the Madras, Delhi and Bombay institutes making up the top three in that order.

CONTINUED ON ▸ PAGE 8

# IIT-Madras top institution in government ranking

## Top institutes

Seven Indian Institutes of Technology (IITs), Indian Institute of Science (IISc), Jawaharlal Nehru University (JNU) and Banaras Hindu University (BHU) were ranked as the top 10 educational institutions of 2020 in the overall category by the National Institutional Ranking Framework (NIRF)



| Rank | Institution | State |
|---|---|---|
| 1 | IIT, Madras | T.N. |
| 2 | IISc | Karnataka |
| 3 | IIT, Delhi | Delhi |
| 4 | IIT, Bombay | Maharashtra |
| 5 | IIT, Kharagpur | W.B. |
| 6 | IIT, Kanpur | U.P. |
| 7 | IIT, Guwahati | Assam |
| 8 | JNU | Delhi |
| 9 | IIT, Roorkee | Uttarakhand |
| 10 | BHU | U.P. |

- The three top-ranked universities were IISc, JNU and BHU
- The three top-ranked colleges were Miranda House, Lady Shri Ram College for Women, and Hindu College; all part of the Delhi University

The Indian Institutes of Management at Ahmedabad, Bengaluru and Kolkata took the top positions in the management category. National Law School of India University is the best for stu- Medical College, Vellore. The pharmacy category was topped by Jamia Hamdard University, while the newly introduced dental category had the Maulana Azad Institute of Dental Sciences in

# ALC gets recognition at national level

SPECIAL CORRESPONDENT
VIJAYAWADA

Andhra Loyola College (ALC) has been ranked 36th at the national level in the National Institutional Ranking Framework (NIRF) Ranking 2020. The list was released by the Union HRD Minister Ramesh Pokhriyal Nishank on Thursday.

Besides securing 36th ranking at the national level, the ALC in Vijayawada stands first in both Telugu-speaking States of Andhra Pradesh and Telangana. The MHRD ranks universities and institutions across the country annually based on certain parameters. St. Francis College for Women, Hyderabad, has been ranked 76th while the Government College, Rajamahendravaram, has secured 116th rank.

This year, a total of 5,805 institutions, which include 294 universities, 1,071 engineering colleges, 630 management institutions, 334 pharmacy institutions, 97 law institutions, 118 medical institutions, 48 architecture institutions and 1,659 general degree colleges applied for NIRF ranks.

A core committee constituted by the MHRD looked into the stipulated parameters like 'teaching, learning and resources', 'research and professional practices', 'graduation outcomes', 'outreach and inclusivity,' and 'perception'.

College principal Rev. Fr. Victor Emmanuel, Rector Fr. Balashowri and correspondent Fr. Sagayaraj lauded the efforts of the staff and students who made it possible for the college to make an impressive forward march.

Fr. Immanuel said the

# ANDHRA LOYOLA COLLEGE

(AUTONOMOUS):: VIJAYAWADA - 520008

(A CATHOLIC CHRISTIAN MINORITY INSTITUTION)

Approved by AICTE and Affiliated to Krishna University

PHONE NO. 0866 - 2474902, www.andhraloyolacollege.ac.in

**MBA & MCA SPOT ADMISSION ICET 2020**

**DATE: 18.03.2021**

Students who have not taken admission in any college in MBA & MCA I Year non – reporting/dropout/unfilled seats are informed to attend spot admission at this college at 3:00 pm on 18.3.2021 with all Original Certificates and 4 photos.

**Date: 13-03-2021** **CORRESPONDENT**

Deccan Chronicle

14.03.2021

## క్లుప్తంగా...

### నేటి నుంచి తరగతులు

గుణదల: 2020–2021 విద్యా సంవత్సరానికిగానూ సోమవారం నుంచి యథావిధిగా తరగతులు నిర్వహిస్తామని ఆంధ్ర లయోలా కళాశాల ప్రిన్సిపాల్ ఫాదర్ విక్టర్ ఇమ్మానియేల్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. గత జూన్ నుంచి తరగతులు నిర్వహించాల్సి ఉండగా కరోనా దృష్ట్యా ప్రభుత్వ ఆదేశాల మేరకు కళాశాలను మూసివేశామన్నారు. కోవిడ్ వ్యాప్తి తగ్గుముఖం పట్టిన కారణంగా ప్రభుత్వ సూచనల మేరకు తరగతులను ప్రారంభిస్తున్నామని చెప్పారు. తరగతి గదులను ఎప్పటికప్పుడు శానిటైజ్ చేస్తామని, విద్యార్థులు తప్పనిసరిగా మాస్కులు ధరించాలని, అనారోగ్య లక్షణాలున్నవారు తరగతులకు హాజరు కారాదని స్పష్టం చేశారు.

→ సాక్షి: 16.11.2020 *

* ఈనాడు 17.12.2020 *

## జవహర్ విజ్ఞాన కేంద్రం ప్రారంభం

**కరెన్సీనగర్, న్యూస్‌టుడే:** మొదటి ర్యాంకర్లకు ఉద్యోగాలు వచ్చే రోజులు పోయాయని, శిక్షణ నైపుణ్యాలున్న వారికే కంపెనీలు ఉద్యోగాలు ఇస్తున్నాయని ఆంధ్రా లయోల కళాశాల ప్రిన్సిపల్ ఫాదర్ విక్టర్ ఇమ్మాన్యుయేల్ అన్నారు. కళాశాలలో జవహర్ విజ్ఞాన కేంద్రం(జేకేసీ)ను బుధవారం ఆయన ప్రారంభించారు. జేకేసీ సమన్వయకర్త డాక్టర్ తుమ్మల శ్రీకుమార్ మాట్లాడుతూ ఉద్యోగాలకు అవసరమయ్యే కంప్యూటర్, భావవ్యక్తీకరణ, విశ్లేషణ నైపుణ్యాల్లో విద్యార్థులకు ప్రత్యేక శిక్షణ అందిస్తామన్నారు.

* ఈనాడు 10.12.2020 *

## 21 నుంచి డిగ్రీ ఇన్‌స్టెంట్ పరీక్షలు

**కృష్ణా విశ్వవిద్యాలయం(కోనేరుసెంటరు), న్యూస్‌టుడే:** కృష్ణా విశ్వవిద్యాలయం, అనుబంధ కళాశాలల్లోని డిగ్రీ ఇన్‌స్టెంట్ పరీక్షలను ఈనెల 21 నుంచి నిర్వహిస్తున్నట్లు విశ్వవిద్యాలయ పరీక్షల నియంత్రణాధికారి డా. రామశేఖరరెడ్డి తెలిపారు. 2017-20 బ్యాచ్‌కు చెంది రెండు బ్యాక్‌లాగ్‌లు ఉన్న వారు మాత్రమే పరీక్ష రాసేందుకు అర్హులన్నారు. ఐదు, ఆరు సెమిస్టర్లకు సంబంధించి రెండు సబ్జెక్టులు మాత్రమే బ్యాక్‌లాగ్ ఉండాలన్నారు. మొదటి, రెండో సంవత్సరానికి సంబంధించి బ్యాక్‌లాగ్ ఉన్నవారు పరీక్ష రాసేందుకు అనర్హులని తెలిపారు. అర్హత ఉన్న వారి వివరాలను కళాశాల వెబ్‌సైట్‌లో పొందుపర్చారని, ఒక సబ్జెక్ట్ ఉన్న వారు రూ. 1500, రెండు ఉన్న వారు రూ. 2,000 ఫీజుగా ఆన్‌లైన్‌లో చెల్లించి దరఖాస్తులను ఈనెల 17వ తేదీలోపు సమర్పించాలని ఒక ప్రకటన ద్వారా స్పష్టం చేశారు.

* ప్రజాశక్తి : 19.03.2021 *

## విద్యార్థులు విజ్ఞాన పుస్తకాలు చదవాలి

### - ఆంధ్రా లయోలా కళాశాల కరస్పాండెంట్ రెవరెంట్ ఫాదర్ డాక్టర్ ఎం.సగాయరాజ్

ప్రజాశక్తి - హెల్త్ యూనివర్శిటీ

విద్యార్థులు విజ్ఞాన పుస్తకాలు కూడా చదవాలని అపుడే ప్రపంచం గురించి తెలుసుకోగలమని ఆంధ్రా లయోలా కళాశాల కరస్పాండెంట్ రెవరెంట్ ఫాదర్ డాక్టర్ ఎం.సగాయరాజ్ అన్నారు. రింగురోడ్డు వద్ద గల ఆంధ్రా లయోలా కళాశాల ఆడిటోరియంలో పుస్తక సమీక్షా సమావేశం గురువారం జరిగింది. ఈసందర్భంగా హరీందర్ సిక్కా రచించిన కాలింగ్ సెహమత్ అనే పుస్తక సమీక్షశ్రీ జరిగింది. పుస్తకాన్ని కళాశాల బియస్సీ తృతీయ సంవత్సరం విద్యార్థిని జో.ఎ.సాయి సుష్మ సమీక్ష చేస్తూ మాట్లాడారు. అంతకుముందు కళాశాల కరస్పాండెంట్ ఫాదర్ సగాయరాజ్ మాట్లాడుతూ కళాశాల విద్యార్థులకు సబ్జెక్టుతో పాటు జనరల్ నాలెడ్జి పెంపొందించాలనే ఉద్దేశంతోనే తమ కళాశాలలో పుస్తక సమీక్ష కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈకారమంలో కళాశాల ఫిజిక్స్ రీడర్ డాక్టర్ ఎ.వి. రవికుమార్, కళాశాల లైబ్రేరియన్ డాక్టర్ జి.ఎ. ప్రసాదరావు తదితరులు పాల్గొన్నారు.

* ఆంధ్ర ప్రభ
19-03-2021 *

# చనిపోయే ముందే ఏదైన సాధించాలి



డాక్టర్ రవికుమార్‌ను సత్కరిస్తున్న వైస్ ప్రిన్సిపల్ రాయప్ప

గుణదల, మార్చి 18(ప్రభ న్యూస్) : ఈ నెలలో జరిగే పుస్తక సమీక్ష ఫాదర్ లైబ్రీ ఆంధ్ర లయోలా కళాశాల లో గురువారం హాల్ లో హరిందర్ సిక్క రచించిన కాలింగ్‌సెగ్మెంట్ అనే పుస్తకం సాహిత్య సమీక్ష జరిగిందని కోఆర్డినేటర్ డాక్టర్ టి. శ్రీకువరార్ తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎస్ జె. వైస్ ప్రిన్సిపల్ రెవ. ఫ్రాఆర్. జి రాయప్ప, పాల్గొని చదవటం, వినటం లోపలకి పంపే జ్ఞానం అయితే వ్రాయటం మాట్లాడటం జ్ఞానాన్ని వ్యక్త పరిచే విధానాలని ఈ నాలుగు ప్రక్రియలు జరగాలంటే చురుకైన ఆలోచనతో కూడిన చదువరులుగా మారాలని ఆయన అన్నారు. కాలింగ్ సెగ్మెంట్ అనే పుస్తకాన్ని బిఎస్సీ తృతియసంవత్సరం విద్యార్ధిని, జె.సాయి సుష్మా సమీక్షచేస్తూ పాకిస్తాన్ భారతదేశం మధ్య 60,70 దశకాలలో ఏర్పడిన యుద్ధవాతావరణంలో ఆ యుద్ధంలో దేశభక్తితో ఒక హిందు కాశ్మీరి ముస్లీం ప్రేమ ఫలితంగా జన్మించిన సేహమత్ అనే యువతి పాకిస్తాన్ గోడచర్యను నిర్వహించి భారత దేశాన్ని కాపాడిన విధానాన్ని పుస్తకం వివరించింది 1971 యుద్ధంలో విశాఖపటణ్ణం తీరప్రాంతాన్న ముందుగా భారత సైన్యం రక్షించడానికి కారణమని సేహమత్ తెలిపారు. గోడచారి వ్యవస్థలో ఉన్నవారికి మరణం, ప్రమాదం వారివెంటే నడుస్తాయని అయినప్పటికి చనిపోయేముందు ఏదైన దేశంకోసం చేయాలనే సంకల్పం వారిని నడిపిస్తుందని ఆమె తెలిపారు. ఈ విద్యార్ధినికి మెంటర్‌గా డాక్టర్ ఎ.వి. రవికువరార్ , రీడర్ ఇన్ ఫిజిక్స్ వ్యవహరించారు. రవికుమార్ మాట్లాడుతూ పుస్తక పఠనం సామాజిక దృక్పదాన్ని మారుస్తుందని ఆయన అన్నారు. ఆయన్ని ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ జి. ఏ . ప్రసాదరావు, లైబ్రెరియన్ పాల్గొని వ్యక్తిత్వ వికాసం, కాల్పనిక సాహిత్యం, విజ్ఞానశాస్త్ర, స్వీయ జీవిత చరిత్రలు వంటి పుస్తకాలు లైబ్రరిలో ఉన్నాయని మారుతున్న కాలాన్ని అర్ధం చేసుకోవటానికి ఈ రచనలు సహకరిస్తాయన్నారు. ఈ కార్యక్రమంలో సాహితి మిత్రులు, అద్యాపకులు , విద్యార్ధులు తదితరులు పాల్గొన్నారు.

విజయవాడ
Fri, 19 March 2021
https://epaper.prabhanews.com/c/59196714

2020-2021

* ఈనాడు: 19.03.2021 *

# సైనికుల స్ఫూర్తి ఆదర్శనీయం



విద్యార్థిని సాయిసుష్మను అభినందిస్తున్న ఫాదర్ సయాగరాజ్, అధ్యాపకులు

**కరెన్సీనగర్, న్యూస్‌టుడే:** దేశ రక్షణ కోసం ప్రాణాలను పణంగా పెట్టి పోరాడుతున్న సైనికుల స్ఫూర్తి ఆదర్శనీయమని ఆంధ్రా లయోల కళాశాల కరస్పాండెంట్ ఫాదర్ సగాయ రాజ్ అన్నారు. కళాశాల ఫాదర్ గొర్డెన్ లైబ్రరీ ఆధ్వర్యంలో గురువారం 'హరిందర్ సిక్కా' రచించిన 'కాలింగ్ సెహమత్' పుస్తకంపై సమీక్ష నిర్వహించారు. కళాశాల బీఎస్సీ తృతీయ సంవత్సరం విద్యార్థి జె.సాయిసుష్మ సమీక్ష చేస్తూ పాకిస్థాన్, భారత్ మధ్య 60, 70 దశకాల్లో ఏర్పడిన యుద్ధ వాతావరణంలో దేశభక్తితో ఒక హిందు, కశ్మీర్ ముస్లిం ప్రేమ ఫలితంగా జన్మించిన సెహమత్ అనే యువతి కథ అని తెలిపారు. పాకిస్థాన్‌లో సెహమత్ గూఢచర్యాన్ని నిర్వహించి భారతదేశాన్ని కాపాడిన విధానాన్ని ఇందులో వివరించారని చెప్పారు. 1971 యుద్ధంలో మన విశాఖపట్నం తీరప్రాంత రక్షణపై భారతసైన్యం ముందుగా అప్రమత్తం కావడానికి సెహమత్ ఇచ్చిన సమాచారం దోహదం చేసిందని పేర్కొన్నారు. కళాశాల భౌతిక శాస్త్ర సీనియర్ అధ్యాపకులు డాక్టర్ ఏవీ రవికుమార్ పుస్తకానికి మెంటర్‌గా వ్యవహరించారు. వైస్ ప్రిన్సిపల్ ఫాదర్ రాయప్ప, గ్రంథాలయాధికారి డాక్టర్ జీ.ఎ.ప్రసాదరావు, పుస్తక సమీక్ష సంఘం సమన్వయకర్త డాక్టర్ తుమ్మల శ్రీ కుమార్ అన్నారు.

# చనిపోయే ముందే ఏదైన సాధించాలి



డాక్టర్ రవికుమార్‌ను సత్కరిస్తున్న వైస్ ప్రిన్సిపల్ రాయప్ప

గుణదల, మార్చి 18(ప్రభ న్యూస్) : ఈ నెలలో జరిగే పుస్తక సమీక్ష ఫాదర్ లైబ్రరీ ఆంధ్ర లయోలా కళాశాల లో గురువారం హాల్ లో హరిందర్ సిక్క రచించిన కాలింగ్‌సెగ్మెంట్ అనే పుస్తకం సాహిత్య సమీక్ష జరిగిందని కోఆర్డినేటర్ డాక్టర్ టి. శ్రీకుమార్ తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎస్ జె. వైస్ ప్రిన్సిపల్ రెవ. ఫ్రా.ఆర్. జి రాయప్ప, పాల్గొని చదవటం, వినటం లోపలకి పంపే జ్ఞానం అయితే వ్రాయటం మాట్లాడటం జ్ఞానాన్ని వ్యక్త పరిచే విధానాలని ఈ నాలుగు ప్రక్రియలు జరగాలంటే చురుకైన ఆలోచనతో కూడిన చదువరులుగా మారాలని ఆయన అన్నారు. కాలింగ్ సెగ్మెంట్ అనే పుస్తకాన్ని బిఎస్సీ తృతియసంవత్సరం విద్యార్దిని, జె.సాయి సుష్మా సమీక్షచేస్తూ పాకిస్తాన్ భారతదేశం మధ్య 60,70 దశకాలలో ఏర్పడిన యుద్దవాతావరణంలో ఆ యుద్దంలో దేశభక్తితో ఒక హిందు కాశ్మీరి ముస్లిం ప్రేమ ఫలితంగా జన్మించిన సేహమత్ అనే యువతి పాకిస్తాన్ గోడచర్యను నిర్వహించి భారత దేశాన్ని కాపాడిన విధానాన్ని పుస్తకం వివరించింది. 1971 యుద్దంలో విశాఖపటణ్ణం తీరప్రాంతాన్న ముందుగా భారత సైన్యం రక్షించడానికి కారణమని సేహమత్ తెలిపారు. గోడచారి వ్యవస్ధలో ఉన్నవారికి మరణం, ప్రమాదం వారివెంటే నడుస్తాయని అయినప్పటికి చనిపోయేముందు ఏదైన దేశంకోసం చేయాలనే సంకల్పం వారిని నడిపిస్తుందని ఆమె తెలిపారు. ఈ విద్యార్థినికి మెంటర్‌గా డాక్టర్ ఎ.వి. రవికువ్మార్ , రీడర్ ఇన్ ఫిజిక్స్ వ్యవహరించారు. రవికువమార్ మాట్లాడుతూ పుస్తక పఠనం సామాజిక దృక్పదాన్ని మారుస్తుందని ఆయన అన్నారు. ఆయన్ని ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ జి. ఏ . ప్రసాదరావు, లైబ్రెరియన్ పాల్గొని వ్యక్తిత్వ వికాసం, కాల్పనిక సాహిత్యం, విజ్ఞానశాస్త్ర, స్వీయ జీవిత చరిత్రలు వంటి పుస్తకాలు లైబ్రరిలో ఉన్నాయని మారుతున్న కాలాన్ని అర్థం చేసుకోవటానికి ఈ రచనలు సహకరిస్తాయన్నారు. ఈ కార్యక్రమంలో సాహీతి మిత్రులు, అద్యాపకులు , విద్యార్ధులు తదితరులు పాల్గొన్నారు.

* ఈనాడు: 19.04.2021 *





1953లో ఆంధ్ర లయోలా కళాశాల పరిసరాలు ★ నేడు అదే కళాశాల ప్రాంగణంలో పెరిగిన చెట్లతో పరుచుకున్న పచ్చదనం

# చదువుల తోటలో చల్లని గాలి

బెజవాడలో ఎండలు మండుతున్నాయి. బయటకు వెళ్లినప్పుడు చెట్టు నీడ కనిపిస్తే ప్రాణానికి ఎంతో హాయిగా అనిపిస్తోంది. అలాంటిది వందల చెట్లు ఒకే ప్రదేశంలో ఉంటే ఎంత చల్లగా ఉంటుందో కదా..? విజయవాడలోని ఆంధ్ర లయోలా కళాశాల ప్రాంగణంలో ఉన్న పచ్చదనం నగరంలో ఎక్కడా కనిపించదు. 1953లో ఈ కళాశాల నిర్మాణం జరిగినప్పుడు నాటిన మొక్కలు ఇప్పుడు భారీ వృక్షాలై పచ్చదనాన్ని పంచుతున్నాయి. నగరంలో నమోదైన ఉష్ణోగ్రతతో పోలిస్తే ఇక్కడ 2 డిగ్రీలు తక్కువగా ఉంటుంది. **–ఈనాడు అమరావతి**

ఈనాడు : 20.11.2021

# ..స్తకమే నేస్తమైతే..

కరెన్సీనగర్, న్యూస్‌టుడే

..పఠనం.. మనిషి జీవన వికాసానికి ఎంతో తోడ్పడతుంది. .. చదివితే జ్ఞానంతో పాటు సమాజ స్థితిగతులు అర్థం చేసు..లుంటుంది. ప్రస్తుతం విద్యార్థులు, యువత పఠనానికి ..ా ఉంటుందనే చెప్పొచ్చు. తరగతి పుస్తకాలు తప్ప ఇతర .. వారు దృష్టిసారించడం లేదు. అయితే వారికి పుస్తకంలోని .. అందిస్తే వారు తప్పక దీనిని ఆస్వాదిస్తారు. ఈ నేపథ్యంలో .. దేశ స్వాతంత్ర్య పూర్తి చేసుకున్న సందర్భంగా 'ఆజాదీ కా .. మహోత్సవ్'లో అంశంపై గ్రంథాలయ వారోత్సవాలను పుర..కొని స్థానిక ఆంధ్రా లయోల కళాశాలలోని ఫాదర్ గొర్డెన్ ..యంలో ఏర్పాటు చేసిన పుస్తకాల ప్రదర్శన అబ్బుర పరు.. ఎన్నో వైవిధ్య, అపురూపమైనవి ఇక్కడ కొలువుదీరాయి. ..లు వీటిని ఎంతో ఆసక్తితో తిలకిస్తున్నారు. గ్రంథాలయాధి..క్టర్ జి.ప్రసాదరావు పర్యవేక్షిస్తున్నారు.

చిరిగిన చొక్కా అయినా తొడుక్కో..
కానీ ఓ మంచి పుస్తకం మాత్రం కొనుక్కో...
- కందుకూరి వీరేశలింగం పంతులు



పుస్తకాలను తిలకిస్తున్న విద్యార్థులు

## లక్షకు పైగా పుస్తకాలు...

లయోల కళాశాల గ్రంథాలయంలో లక్షా ఇరవై వేలకు పైగా పుస్తకాలను విద్యార్థులకు అందుబాటులో ఉంచారు. వీటిలో పాఠ్యాంశాలకు సంబంధించినవే కాకుండా, సమాజ స్థితి గతులు, దేశ స్వాతంత్ర్యంతో అశువుల బాసిన పోరాట యోధులు జీవిత చరిత్రలు, వారి స్వీయ అనుభవాలపై రచనలు ఆకట్టుకున్నాయి. మొదటి రాష్ట్రపతి, ప్రధాన మంత్రుల సందేశాలు, వారి చరిత్రలు, ప్రజలుద్దేశించి చేసిన ప్రసంగాలు ప్రత్యేకంగా నిలిచాయి. గణిత శాస్త్రవేత్త రామానుజన్ రచించిన 15 పుస్తకాలు ఉన్నాయి. పలు తాళపత్రాల గ్రంథాలు అబ్బురపరుస్తున్నాయి. ఆక్స్‌ఫర్డ్ 12 వాల్యూమ్స్ నిఘంటువులు విద్యార్థులకు అందుబాటులో ఉంచారు. ట్రైన్ టు పాకిస్తాన్, ది ఫ్యూచర్ ఆఫ్ అమృత్‌సర్ (జనరల్ డయ్యర్) పుస్తకాలు ఆకట్టుకున్నాయి. అరుదైన రవివర్మ వేసిన చిత్రాలు ఇక్కడ భద్రంగా ఉంచారు. ఇంకా డిజిటల్ గ్రంథాలయంలో లక్షకు పైగా పుస్తకాలు, వైఫై సాయంతో అందిస్తున్నారు. పీజీ విద్యకు సంబంధించి 3వేలకు పైగా సీడీలు ఆన్‌లైన్‌లో ఉన్నాయి.



తాళపత్ర గ్రంథాలు

### ..రిత్రను చూస్తున్నాం: బి.దీప్‌చంద్, బీఏ



..త. దేశ స్వాతంత్ర్య ..లను స్వయంగా అక్షర ..ంలో చూస్తున్నాం. ..జ్య పోరాటంలో రాజకీయ ..గడలు, ప్రస్తుత పరిస్థితు.. వ్యత్యాసాలను తెలుసుకుంటున్నాం. ఇతర ..లతో అంతర్జాతీయ సత్సంబంధాలకు సంబం..చిన విషయాలపై అవగాహన పెంపొందించు..న్నా. ఇప్పటి వరకు 5 పుస్తకాలు చదివాను.

### సంస్కృతి, సంప్రదాయాల మేళవింపు

- నీలిమ, బీఎస్సీ



ప్రదర్శన ఆద్యంతం సంస్కృతి, సంప్రదాయాల మేళవింపుగా ఉంది. చాలా సంవత్సరాల పాటు నడిచిన స్వాతంత్ర్య ఘట్టాలను స్వయంగా వీక్షిస్తున్నాం. సబ్జెక్టుకు సంబంధించి పుస్తకాలపై దృష్టిపెట్టాం. జ్ఞానాన్ని పెంపొందించుకోవడానికి ప్రదర్శన దోహదపడుతుంది.

### అంతర్జాతీయ పుస్తకాలపై దృష్టి

– దీపిక, ఇంటర్



దేశంలో జరిగే స్వాతంత్ర్య సమర యోధుల విజయగాథలతో పాటు అంతర్జాతీయ పుస్తకాలను పరిచయం చేసుకుంటున్నాం. వివిధ పదాల అర్థాలను వెతికే నిఘంటువులు ఎంతో అవసరం ఏర్పడింది. కథల పుస్తకాలను మరువలేం.

### తొలిసారి తాళపత్ర గ్రంథాలు చూశా

– పి.నరసింహారావు, బీఎస్సీ



తాళపత్ర గ్రంథాలను మొదటిసారిగా చూస్తున్నాం. దానిపై అక్షరాలను ఏ విధంగా పొందుపర్చారో అని ఆశ్చర్యంగా ఉంది. పురాణ ఇతిహాసాల సంపుటి చదివాం. స్వాతంత్ర్య పోరాటంలో బ్రిటీష్ సైన్యం చేసిన అరాచకాలపై ప్రచరితమైన పుస్తకాలు మనస్సును కదిలించాయి.

ఈనాడు 20.11.2021

## పొగాకు ఉత్పత్తులకు దూరంగా ఉండండి

**కరెన్సీనగర్, న్యూస్‌టుడే:** పొగాకు ఉత్పత్తులతో కలిగే అనర్థాలపై యువతకు పూర్తి అవగాహన ఉండాలని పిన్నమనేని సిద్ధార్థ దంత కళాశాల ఆచార్యులు డాక్టర్ అజయ్ బెనర్జీ అన్నారు. జాతీయ పుస్తక వారోత్సవాల సందర్భంగా ఆంధ్రా లయోల కళాశాల ఫాదర్ గొర్డెన్ గ్రంథాలయంలో 'పొగాకు-యువతపై చెడు ప్రభావం' అంశంపై అతిథోపన్యాసం ఏర్పాటుచేశారు. కళాశాల కరస్పాండెంట్ ఫాదర్ సగాయ రాజ్, గ్రంథాలయాధికారి డాక్టర్ జి.ఎ.ప్రసాదరావు, పీజీ గ్రంథాలయాధికారి టి.రోజామణి, వివిధ శాఖల అధ్యాపకులు పాల్గొన్నారు.





డాక్టర్ బెనర్జీని సత్కరిస్తున్న కళాశాల యాజమాన్యం

At విశాలాంధ్ర: 20.11.2021 *


విశాలాంధ్ర                    శనివారం 20 నవంబరు 2021

# ఆంధ్ర లయోలాలో జాతీయ పుస్తక వారోత్సవాలు




విశాలాంధ్ర-విజయవాడ (కృష్ణలంక) : జాతీయ పుస్తక వారోత్సవాల్లో భాగంగా స్థానిక ఆంధ్రలయోలా కళాశాలలో శుక్రవరం పుస్తక వారోత్సవాలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న డాక్టర్ అజయ్ బెనర్జీ, సిద్దార్ధ ఇనిస్టిట్యూట్ ఆఫ్ డెంటల్ సైన్సెస్ ప్రొఫెసర్ డాక్టర్ సుధానాగేశ్వరరావు పొగాకు-యువతపై ప్రభావం అనే అంశంపై ప్రసంగించారు. పొగాకు, దాని ఉత్పత్తులు మానవుని ఆయువును తగ్గించటంతో పాటు అనేక రోగాల భారిన పడతారన్నారు. నికోటిన్ వల్ల కలిగే అనర్ధాలు, అనారోగ్యాలను ఉదాహరణలతో సహ వివరించారు. విశిష్ట అతిథి ఆంధ్రలయోలా కళాశాల కరస్పాండెంట్ ఫాదర్ డాక్టర్ ఎం నగయరాజ్ మాట్లాడుతూ పొగతాగటం వల్ల తాగేవారితో పాటు చుట్టు ప్రక్కల వారిపై కూడా ప్రభావం పడుతుందన్నారు. బహిరంగ దూమపానాన్ని పూర్తిగా నిషేదించాలన్నారు. ముఖ్య అతిగా హాజరైన డాక్టర్ బెనర్జీని ఫాదర్ డాక్టర్ పీ ఆంతోని సన్మానించగా ఫాదర్ ఎస్ రాజు పీజీ విద్యార్ధులకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ జీపీ ప్రసాద్‌రావు, పీజీ లైబ్రేరియన్ టీ రోజామణి, అద్యాపకులు, విద్యార్ధులు పాల్గొన్నారు.

ఆంధ్రప్రభ 21-1-21



ఫాదర్ గార్డెన్‌కు నివాళులర్పిస్తున్న ప్రొఫెసర్లు

ఇమ్మానుయేల్ మాట్లాడుతూ మాజీ ప్రిన్సిపాల్ గార్డన్ పేరు మీదుగా 2012లో ఈ స్మారక ఉపన్యాస నిధి ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ తుమ్మల శ్రీకుమార్ సమన్వయకర్తగా వ్యవహరించగా అధ్యాపకులు, విద్యార్థులు, సిబ్బంది పాల్గొన్నారు.

0:13

4

ఆంధ్రప్రభ : 21.01.2021

# రైతుల కష్టాలు తగ్గించేందుకే చట్టాలు : రంగారెడ్డి

గుణదల, జనవరి 20 (ప్రభన్యూస్): రైతు చట్టాలను అనేక ప్రాపంచిక మార్పుల నేపథ్యంలో రైతు కష్టాలను తగ్గించడానికి ఉపయోగపడతాయని ప్రొఫెసర్ ఎ.రంగారెడ్డి తెలిపారు.బుధవారం ఆంధ్రలయోలా కళాశాల ఫాదర్ బిషప్ ముమ్మడి హాలులో ఫాదర్ డగ్లస్ గార్డన్, రైతు చట్టాలు వ్యవసాయం పై ప్రభావం అనే అంశం పై స్మారకోపన్యాసం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిదిగా పాల్గొన్న ఆయన ఆర్థిక, వ్యవసాయ అసమానతలు,వాటిపై మానవజాతి పోరాటం ను వివిధ కోణాలలో వివరించారు. నేటి జాతీయ, అంతర్జాతీయ పరిస్థితులను వివరిస్తూ రైతులు ఎలా జీవించాలో ప్రస్తావించారు. దళిత, గిరిజనుల అభివృద్ధిని గూర్చి వివరిస్తూ వ్యవసాయం దాని ఆవశ్యకత, జాతులు అభివృద్ధికి ఎంతో అవసరం అని తెలిపారు. భావ ప్రకటన హక్కు, సమాచార మాధ్యమాల విలువలు, మద్దతు ధర హామి గట్టిగా లేక పోవడం వలన రైతులలో అపోహ ఏర్పడిందని అన్నారు. కళాశాల ప్రిన్సిపాల్ ఫాదర్ జి.యం.విక్టర్



ఫాదర్ గార్డెన్‌కు నివాళులర్పిస్తున్న ప్రొఫెసర్లు

ఇమ్మానుయేల్ మాట్లాడుతూ మాజీ ప్రిన్సిపాల్ గార్డన్ పేరు మీదుగా 2012లో ఈ స్మారక ఉపన్యాస నిధి ఏర్పాటు చేసినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో డాక్టర్ తుమ్మల శ్రీకుమార్ సమన్వయకర్తగా వ్యవహరించగా అధ్యాపకులు,విద్యార్థులు,సిబ్బంది పాల్గొన్నారు.

# Lecture on farm laws

## New laws will help farmers, says professor

SPECIAL CORRESPONDENT
VIJAYAWADA

The three agricultural laws seek to provide farmers with multiple marketing channels and a legal framework to enter into pre-arranged contracts among other things, explained Prof. A. Ranga Reddy from SV University.

He was delivering Rev. Fr. Douglas Gordon S.J. Memorial lecture on 'Farm laws- impact on agriculture' at a programme organised by Andhra Loyola College (ALC). In view of the global changes, the new laws would help farmers meet the emerging challenges, he said.

He also spoke about how important agriculture was for development of dalit, girijan and other backward sections.

College principal Fr. G.M. Immanuel said the memorial lecture was started in 2012 to commemorate Fr. Gordon. The organisers paid rich tributes to Fr. Gordon on the occasion.

Vice-principal Fr. Lourdu Raju, correspondent M. Sagaya Raj and others were present.

THE HINDU: 21.01.2021

The Hindu 21-1-'21

# Lecture on farm laws

## New laws will help farmers, says professor

SPECIAL CORRESPONDENT
VIJAYAWADA

The three agricultural laws seek to provide farmers with multiple marketing channels and a legal framework to enter into pre-arranged contracts among other things, explained Prof. A. Ranga Reddy from SV University.

He was delivering Rev. Fr. Douglas Gordon S.J. Memorial lecture on 'Farm laws- impact on agriculture' at a programme organised by Andhra Loyola College (ALC). In view of the global changes, the new laws would help farmers meet the emerging challenges, he said.

He also spoke about how important agriculture was for development of dalit, girijan and other backward sections.

College principal Fr. G.M. Immanuel said the memorial lecture was started in 2012 to commemorate Fr. Gordon. The organisers paid rich tributes to Fr. Gordon on the occasion.

Vice-principal Fr. Lourdu Raju, correspondent M. Sagaya Raj and others were present.

Vijayawada-520007 on behalf of THG PUBLISHING PVT LTD., Chennai-600002. Editor: Suresh Nambath (Responsible for sele

* ఈనాడు : 23.11.2020 *

# 'మెకంజీ కైఫీయ్యతుల కథలు' గ్రంథావిష్కరణ



పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న మొవ్వ శ్రీనివాసరెడ్డి, కె.బాలకృష్ణ, సుందర్ కొంపల్లి

**సూర్యారావుపేట, న్యూస్‌టుడే :** మెకంజీకి చరిత్ర అంటే ఇష్టం.. ఆయన 150 సంవత్సరాల చరిత్రను రచయిత బొల్లోజు బాబా రాశారని లయోల కళాశాల చరిత్ర విభాగం రీడర్ డాక్టర్ మొవ్వ శ్రీనివాసరెడ్డి పేర్కొన్నారు. బొల్లోజు బాబా రచించిన 'మెకంజీ కైఫియ్యతుల కథలు' గ్రంథాన్ని ఆదివారం రాత్రి గవర్నర్‌పేటలోని విజయవాడ పుస్తక మహోత్సవ గ్రంథాలయంలో ఆవిష్కరించారు. ముఖ్య అతిథిగా విచ్చేసిన డాక్టర్ శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ.. స్థానిక చరిత్రలు ఈ రోజుల్లో చాలా అవసరమన్నారు. 1946లో కొడాలి లక్ష్మీనారాయణ అనే రచయిత తెనాలిలో 'నవ్యాంధ్ర గ్రంథమాల' అనే పుస్తకాన్ని రాశారని తెలిపారు. ఇందులో అనేక గ్రామాల గురించి రాశారని, దీనికి ఆధారం మెకంజీ కైఫియ్యతుల కథలు అని తెలిపారు. తనకు తెలిసిన ఓ అధ్యాపకుడు 95 సంవత్సరాల వయసులో పుస్తకం రాశారని ఇది చాలా అరుదంటూ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ కె.బాలకృష్ణ, డాక్టర్ కాకుమాను శ్రీనివాసరావు, వెంకట రమణయ్య, ఫణీంద్రరాజు, డాక్టర్ సుందర్ కొంపల్లి తదితరులు పాల్గొన్నారు.

* 25.03.2021 - సాక్షి *

# విద్యార్థులు దేశ రక్షణలో భాగస్వాములు కావాలి

కల్నల్ కె. శ్రీనివాస్

గుణదల(విజయవాడ తూర్పు): విద్యార్థులు విద్య, ఉద్యోగాలకే పరిమితం కాకుండా దేశ రక్షణలో సైతం భాగస్వాములు కావాలని కాకినాడ గ్రూప్ కమాండర్ కల్నల్ కె. శ్రీనివాస్ అన్నారు. ఆంధ్ర లయోలా కళాశాల సెమినార్ హాల్‌లో ఎన్‌సీసీ అధికారులతో గురువారం సమావేశం నిర్వహించారు. ముఖ్యఅతిథి కల్నల్ శ్రీనివాస్ మాట్లాడుతూ నేటి తరం యువకులు ఉన్నత విద్య, ఉద్యోగాలపై మాత్రమే మక్కువ చూపుతున్నారని చెప్పారు. విద్యార్థి దశలో ఉన్నప్పుడే ఎన్‌సీసీలో చేరడం ద్వారా క్రమశిక్షణతో ఎదుగుతారన్నారు. ఎన్‌సీసీలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన కేడెట్లను ఆర్మీ, నేవీ, ఎయిర్‌ఫోర్స్ దళాలలో తీసుకుంటామన్నారు. తద్వారా భారతమాత రుణం తీర్చుకునే అవకాశం లభిస్తుందని చెప్పారు. ఎన్‌సీసీ అధికారులు విద్యార్థులను ఆ దిశగా నడిపించాలని కోరారు. ఎన్‌సీసీ విశిష్టతను తెలియచేసి దేశానికి మంచి సేవలను అందించే దిశగా కృషి చేయాలని పేర్కొన్నారు. గత జనవరి 26న న్యూఢిల్లీలో జరిగిన రిపబ్లిక్ డే కంటింజెంట్‌లో కాకినాడకు చెందిన ఎన్‌సీసీ గ్రూప్‌నకు ప్రధాన మంత్రి అవార్డు లభించిందని తెలిపారు. ఎన్‌సీసీ కేడెట్లు వారిని ఆదర్శంగా తీసుకుని మంచి ప్రతిభ కనబరచాలని సూచించారు. అనంతరం ఎన్‌సీసీ అధికారులకు దిశా నిర్దేశం చేశారు. కార్యక్రమంలో ఆర్మీ, నేవీ, ఎయిర్ ఫోర్స్ అధికారులు పాల్గొన్నారు.

**పుస్తక సమీక్ష..**

ఆంధ్ర లయోలా కళాశాల గార్డెన్ లైబ్రరీ హాల్‌లో శుక్రవారం మధ్యాహ్నం పుస్తక సమీక్ష కార్యక్రమం జరిగింది. ప్రముఖ రచయిత సీన్ పాట్రిక్ రచించిన నికోల్ టెస్ల పుస్తకం గురించి సమీక్షించారు. ఈ సందర్భంగా లయోలా కళాశాల ప్రిన్సిపాల్ ఫాదర్ కిషోర్ మాట్లాడుతూ విద్యార్థులు పాఠ్య పుస్తకాలతో పాటు ప్రముఖ రచనలను అనుసరించాలన్నారు.

సాక్షి
Thu, 25 March 2021
https://epaper.sakshi.com/c/59331479

ఈనాడు 25-03-21

